జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 20-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 280 పేజీలు: 4 వెల : రూ.7



# కొండలు.. కనుమరుగు

- పొందూరులో అక్రమ మైనింగ్ వ్యాపారం
- రూ.కోట్ల విలువైన కంకర అక్రమ తవ్వకాలు
- పట్టించుకోని మైనింగ్ అధికారులు
- లీజు అనుమతులను కూడా గుర్తించలేని అధికారులు
- పర్యావరణ అనుమతుల జాడ లేదు
- భారీ పేలుళ్లతో కొండలు ధ్వంసం
- మైనింగ్ అనుమతులపై స్పష్టత లేని అధికారులు
- బ్లాస్టింగ్‌లకు కూడా లేని అనుమతులు
- మైనింగ్ తవ్వకాలకు అక్రమ విద్యుత్ కనెక్షన్లు
- పలు శాఖల అధికారులతో మాఫియా సంబంధాలు
- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మైనింగ్ మాఫియా అక్రమాలు



శ్రీకాకుళం క్రైం, మార్చి 19 (వార్త): శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం ఖనిజ సంపదకు పెట్టింది పేరు. ఇక్కడ కోట్ల రూపాయల విలువైన కంకర, గ్రావెల్, గ్రానైట్ అక్రమంగా తవ్వేస్తున్నారు. దీనివల్ల కొండలు కనుమరుగవుతున్నాయి. పర్యావరణం దెబ్బతింటోంది. పొందూరు మండలంలో మైనింగ్ లీజుల వ్యవహారం గందరగోళంగా మారింది. ఒకే లీజును వేర్వేరు సంస్థలకు, వ్యక్తులకు బదిలీ చేస్తున్నారు. ప్రభుత్వానికి రావాల్సిన కోట్ల రూపాయల ఆదాయం అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తోంది. క్వారీల్లో భారీ పేలుళ్లు జరుగుతున్నాయి. దీనివల్ల చుట్టుపక్కల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. పంటపొలాలు ధ్వంసమవుతున్నాయి. కాలుష్యం వల్ల దిగుబడి తగ్గిపోతోంది. అసైన్డ్ భూములను అక్రమంగా లీజుకు తీసుకుని డంపింగ్ చేస్తున్నారు. క్రషర్ మిల్లులకు, క్వారీలకు అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. పర్యావరణ అనుమతులు లేకుండానే చాలా క్రషర్ మిల్లులు నడుస్తున్నాయి.

పొందూరు ప్రాంతంలో మొత్తం 19 క్రషర్లు ఉంటే 17 క్రషర్లుకు ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ లేదు. విశ్వసముద్ర పోయి, ఇప్పుడు మైనింగ్ పర్మిట్లు ఎవరు ఇస్తున్నారో తెలియదు. అనుమతులు ఉన్నా వాటి పరిధి విస్తీర్ణం ఎంతో అధికారులకు కూడా తెలియదు. ఇక్కడ మైనింగ్ కాంట్రాక్టరే అధికారులు, మైనింగ్ కాంట్రాక్టరే రాజకీయ నాయకులు, మొత్తం మీద మైనింగ్ కాంట్రాక్టర్లదే ఇష్టారాజ్యం. కోట్ల రూపాయల అక్రమ మైనింగ్ వ్యాపారంలో అధికారులు నిమిత్తమాత్రులుగా మాకు ఏమీ తెలియదు అనుకుంటూ ఉంటున్నారు. ఇక్కడి చీకటి వ్యవహారంలో మొత్తం బినామీ మాఫియాలదే రాజ్యం. ఈ క్వారీల్లో వెలికితీసే విలువైన బండరాళ్లతో పాటు అన్నీ రకకాల సైజుల్లో దొరికే మెటల్ ను క్రషింగ్ చేస్తున్నారు. క్రషర్ మిల్లులను కూడా కొండల్లోనే నెలకొల్పారు. ఒకప్పుడు ఇక్కడ స్థానిక కుటుంబాలకు చేతినిండా పని దొరికేది. ఇప్పుడు అదీ లేదు. ప్రస్తుతం ఇక్కడ పని మొత్తం అధునాతన యంత్రాలతోనే జరుగుతుంది. వందలాది లారీల్లో సంపదను రోజూ బయటి ప్రాంతాలకు దాటిస్తూ భారీగా అక్రమ రవాణా చేస్తున్నారు.

పెద్ద పెద్ద బండరాళ్లతో ఏర్పడ్డ కొండలను నుజ్జు చేసే క్రమంలో నిరంతరం భారీ పేలుడు పదార్థాలను విస్తృతంగా వినియోగిస్తున్నారు. ఈ పేలుళ్లకు చుట్టు పక్కల రైతులు, సమీప ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. పచ్చని పొలాల్లో రోజు పడే డస్ట్, రాళ్లతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ వెలువడే కాలుష్యం వల్ల పంట పొలాల్లో దిగుబడులు కూడా రావడం లేదు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సాగుచేసుకునేందుకు పేదలకు ఇచ్చిన అసైన్ మెంట్ భూములను అక్రమ పద్ధతిలో లీజుకు తీసుకొని క్వారీయింగ్ సమయంలో వచ్చే వృథా మెటీరియల్స్ డంపింగ్‌కు ఉపయోగిస్తున్నారు. ఇక్కడ క్రషర్ మిల్లులకు, క్వారీలకు విద్యుత్ సౌకర్యం కల్పనలో కూడా భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయి. పర్యావరణ నిబంధనలు అధికారులు పూర్తిగా గాలికొదిలారు. మైనింగ్ మాఫియా అడ్డం దిడ్డంగా ఎక్కడ పడితే అక్కడ కొండలను తొలచడం వలన పశు పశుపక్ష్యాదులకు, చిన్న చిన్న జీవరాశులకు అవాసం కూడా కనుమరుగవుతున్నట్లు పశులకాపర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఒకపక్క హరితహారం కార్యక్రమం చేపట్టి అడవులను గుట్టలను నాశనం చేయవద్దని పదే పదే చెబుతున్న ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మౌనం వహించడం వెనుక అర్థం పరమార్థం అవ్వటం లేదు. ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నియమ నిబంధనల ప్రకారం మొక్కలను ధ్వంసం నాశనం చేయటం శిక్షార్హం. కొండల్లో మైనింగ్ మాఫియా నాశనం చేసినటువంటి ప్రతి మొక్కకు నష్ట పరిహారం వసూలు చేయడంలో కూడా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఉదాసీనత చూపించడమే కాకుండా తిరిగి మొక్కలు నాటించడంలో కూడా అలాగే ప్రవర్తించిందని అలాగే మొక్కలను నాశనం చేసిన మాఫియాపై డిపార్ట్మెంట్ తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. తాత్కాలిక పర్మిషన్లతో పర్మినెంట్‌గా మైనింగ్ సాగిస్తుందని తెలుస్తుంది. కొన్ని ప్రభుత్వ శాఖల కలయిక ఈ మైనింగ్ మాఫియా అక్రమాలకు అండదండలు సాగిస్తోంది. ఈ గుట్టల్లో జరిగే అక్రమ మైనింగ్‌పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ప్రకృతి సహజ సంపదను భావితరాలకు వారసత్వంగా కాపాడాలని స్థానికులు కోరుకుంటున్నారు. అలాగే గుట్టను పూర్తిగా తొలచగా మిగిలిన భూమి చదును చేయగా వచ్చిన వందల ఎకరాల భూమిని కబ్జా చేసేందుకు మైనింగ్ మాఫియా సిద్ధంగా ఉన్నారు. దీనిపై రెవెన్యూ, మైనింగ్ అధికారులకు పిర్యాదులు కూడా ఎన్నో సార్లు స్థానికులు ఇచ్చారు. మైనింగ్ మాఫియా పై చట్టపరమైన చర్యలు తీసుకొని తక్షణమే అక్కడ మైనింగ్ కార్యక్రమాలను నిలుపుదల చేసి పూర్తి విచారణ చేసి చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మైనింగ్ మాఫియా వలన జరిగిన నష్టాన్ని పుడ్చలేము జరగబోవు నష్టాన్ని అధికారుల రూపంలో ఆపగలం అని ఇప్పటికైనా ఆపగలిగే అధికారుల చేతిలో ఉందని తక్షణమే మైనింగ్ తవ్వకాలను, క్రషర్ రింగ్‌ను నిలుపుదల చేయాలని సమీప గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం



## కస్తూరిబాగాంధీ విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**మందస, మార్చి 19(వార్త):** మందస మండలంలోని వీరగున్నమ్మపురం సమీపంలో గల కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో చేరడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపల్ రఘుపాత్రుని వాసంతి తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి 6, 11 తరగతుల్లో ప్రవేశాలకు అదేవిధంగా 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్లకు బాలికల నుంచి ఆన్ లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఆమె తెలిపారు. అనాథలు, బడిబయట పిల్లలు, డ్రాపౌట్స్, (బడి మానేసిన పిల్లలు), పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బీపీఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని సూరించారు. ఈ నెల 22వ తేదీ నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయన్నారు. దరఖాస్తులను https://apkgbv.apcfss.in సైట్ ద్వారా పొందగలరని, ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందన్నారు. సమస్యలు, సందేహాలకు 7075159996, 7075039990 నంబర్ల కు సంప్రదించాలని ప్రిన్సిపల్ వాసంతి కోరారు.

# వెనుకబడిన కుటుంబాలకు చేయూత

**-కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, మార్చి 19(వార్త):** "రాష్ట్రంలోని అత్యంత వెనుకబడిన 20శాతం కుటుంబాలకు చేయూతనిచ్చి, వారిని ప్రోత్సహించి ప్రగతి పథం వైపు నడిపించడానికి 'ప్రభుత్వ, ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యం' (పి4) అనే వినూత్న కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం పి4 కార్యక్రమంపై జరిగిన అభిప్రాయ సేకరణ సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఈ కార్యక్రమం ద్వారా ప్రవాస ఆంధ్రుల సంపన్న కుటుంబాలను భాగస్వాములను చేసి, వారి సహకారంతో వెనుకబడిన కుటుంబాలను ఆదుకుంటాము. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, వారికి తగిన మార్గదర్శకత్వం, ఉపాధి అవకాశాలు కల్పించి దీర్ఘకాలికంగా వారిని అభివృద్ధి చేస్తాం" అని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలోని వివిధ రంగాల ప్రముఖులు ఈ సమావేశానికి హాజరై తమ విలువైన అభిప్రాయాలు, సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ లోని పేద ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకురావడానికి సహాయపడుతుందని వారు ఆకాంక్షించారు. "పి4 కార్యక్రమంలో ప్రభుత్వం సమన్వయకర్తగా వ్యవహరిస్తుంది. సమాజంలోని కుటుంబాలు ఒకరికొకరు సహాయం చేసుకునేలా ప్రోత్సహిస్తుంది. తద్వారా స్వయం-నిర్వహణ కలిగిన వ్యవస్థను నిర్మించి, ప్రజల నిజమైన అవసరాలను తీర్చడానికి కృషి చేస్తాం. ఈ కార్యక్రమం ద్వారా భాగస్వామ్యాలను బలోపేతం చేసి, స్పష్టమైన ఫలితాలు సాధిస్తాం. 'స్వర్ణ ఆంధ్రప్ర2047' దార్శనికతను సాకారం చేసుకోవడానికి ప్రభుత్వం అన్ని వర్గాల సహకారాన్ని కోరుతోంది" అని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సీపీఓ ప్రసన్న లక్ష్మీ, వివిధ శాఖల అధికారులు, పలు పరిశ్రమల నుంచి ప్రతినిధులు కృష్ణయ్య (ఆంధ్రా ఆర్గానిక్స్ లిమిటెడ్), కెవిఎస్ సురేష్ శేషగిరిరావు (ఎన్ఏసీఎల్), రాజేష్ (స్మార్ట్‌కెమ్), రమేష్ (అక్షయ పైపులు), బంగ్రరాజు (శ్యామల పైపులు), విజయ్ (శ్రేష్ పరిశ్రమలు), రాకేష్ (శ్రీకాకుళం గ్రానైట్ అసోసియేషన్), జగ్మల్ (శ్రీకాకుళం గ్రానైట్ అసోసియేషన్), దిలీప్‌సింగ్ (స్టార్ గ్రానైట్స్), వివిధ రంగాల నుంచి పీ.జగన్మోహన్రావు, బాడాన దేవభూషణ్, పడాల భూదేవి, కొమ్ము రమణమూర్తి, క్లాసిక్ కంప్యూటర్స్ తారక తదితరులు పాల్గొన్నారు.



## వంశధార జలసాధన కమిటీ ఏకగ్రీవం

**మందస, మార్చి 19(వార్త):** వంశధార జలసాధన కమిటీ కార్యవర్గం ఎంపిక ఏకగ్రీవంగా మందస మండలంలోని హరిపురంలో గల మార్పు గ్రంథాలయంలో జరిగింది. వంశధార జలసాధన సభ్యులు కొర్ల హేమారావుచౌదరి అధ్యక్షతన సమావేశమై కమిటీ నియామకం చేశారు. కమిటీ అధ్యక్షునిగా మార్పు మన్మధ రావు, ఉప అధ్యక్షునిగా ధర్మార్పు వెంకటరావు ఎంపికయ్యారు. కార్యవర్గంలో సర్పంచుల నుంచి ముగ్గురు, ఎంపీటీసీల నుంచి ముగ్గురు. రిటైర్డ్ ఉపాధ్యాయుల నుంచి ముగ్గురు, ఎక్స్ ఆర్మీ నుంచి ముగ్గురు, ఎక్స్ ఉద్యోగులు నుంచి ముగ్గురు, రైతులకు సంబంధించి గ్రామానికి ముగ్గురు చొప్పున కోర్డినేటర్లు ఎన్నుకున్నారు. నల్ల హడ్డి, కొమర వాసు, గుంటు లోకనాథం, భావన పురుషోత్తం, సేనాపతి ఉమామహేశ్వరరావు, దుంపల వైకుంఠరావు, సేనాపతి ఈశ్వరరావు, మజ్జి రమ ణ, మార్పు మన్మధరావు, వెంకటరావు, ధనుంజయ, దాసరి మోహనరావు, బమ్మి డి ధర్మారావు, వాయలపల్లి మాధవరావు, కొవ్వూరు దాశరథి, పి.సుధాకర్, అంపోలు త్రినాథరావు, వాయిలపల్లి పాపారావు, కొర్నాన గంగాధరరావు ఎంపిక య్యారు. అనంతరం వంశధార జలాలు సాధనకై సమావేశం తీర్మానించింది.

# షెడ్యూల్ ఏరియాతో కూడిన ఐటీడీఏను ఏర్పాటు చేయాలి



**మందస, మార్చి 19(వార్త):** శ్రీకాకుళం జిల్లాలో షెడ్యూల్ ఏరియాతో కూడిన ఐటీడీఏను ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సవర ధర్మారావు, సవర గురునాథ్, సవర వరం, ఫాల్గుణరావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో చలో కలెక్టరేట్ గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 25వ తేదీన చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని ఐటిడిఏ లేకపోవడంతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులు సాగు చేస్తున్న కొండపోరం పోగు ,బంజర భూములకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గిరిజన భూములను గిరిజనేతరులు తప్పుడు పత్రాలు సృష్టించి దురాక్రమణ చేసుకుంటున్నారని దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. కొండ లోగాం గ్రామంలో గిరిజన సాగులో ఉన్న భూములను గిరిజనేతరులు తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమించుకుంటున్నారని వారన్నారు. బు దుంబో కాలనీ బుడంబో, కోయిట పొంకాలో, బలియా సాయి మొదలగు గ్రామాలకు చెందిన గిరిజనుల స్మశాన వాటికను అధికారుల అండతో తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమించుకొనీ గిరిజనులను బెదిరిస్తున్నారు.గిరిజన గ్రామాల్లో విద్య, వైద్యం, మంచినీటి సౌకర్యం రోడ్లు సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వ డిమాండ్ చేశారు. మాణిక్యపట్నంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని ఒరిస్సా రాష్ట్రంతో ఉన్న సరిహద్దు సమస్యలను పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి చేయాలని వారు అన్నారు. జీవో నెంబర్ 3 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు సవర భాస్కరరావు, రైతు సంఘ నాయకులు ఎం. ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప బలంతో ప్రజలు సుభిక్షం




**పొందూరు, మార్చి 19(వార్త):** ప్రతీ కుటుంబం ఆనందంతో సుఖ సంతోషాలతో అన్నదమ్ముల్లా కలసి మెలసి ఉండాలంటే సంకల్ప బలం అవసరం అని పొందూరు ఎస్ఐ సత్యన్నారాయణ అన్నారు. యువత మాదక ద్రవ్యాలకు మత్తు పాదార్థాలకు బానిసలు గా మారి తమ భవిష్యత్తును అంధకారంగా మార్చుకుంటున్నారని తెలిపారు. యువత భవిష్యత్తును మార్చగలిగే అవకాశం తల్లి తండ్రులకే ఉంది. ముఖ్యంగా తల్లి తన బిడ్డలను ప్రయోజకులుగా తీర్చి దిద్దాల్సిన అవసరం ఎంతేనా ఉందని ఆయన తెలిపారు.బుధవారం పుల్లాజీపేట లో ఉపాధి హామీ పనుల వద్ద సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో యువత చెడు మార్గాలలో పయనిచకుండా అడ్డుకట్ట వేసేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాలలో చుట్టుప్రక్కల వారితో ఆప్యాయంగా ఉండగలిగితే సగం సమస్యలు తీరిపోతాయని ఆయన వివరించారు. చిన్న చిన్న అపార్థలకు పోయి కుటుంబాలను చిన్నా భిన్నం చేసుకుంటున్నారని తద్వారా కుటుంబ వ్యవస్థ పాడవుతుందని ఆయన వివరించారు. అటువంటి అపార్థాలు రాకుండా వుండాలంటే ఆప్యాయంగా కలసి మెలసి ఉండాలని ఆయన తెలిపారు. యువకులు ప్రతిభవంతులుగా తయారయితేనే ఆ కుటుంబం ఆ గ్రామం ఆరాష్ట్రము అంతా ప్రగతి పదంలో నడుస్తుందని ఆయన తెలిపారు. తమ పిల్లలు ఏయే పనులు చేస్తున్నారో అవి మంచివా చెడువా అని తల్లి తండ్రులు గమనించాలని అప్పుడే పిల్లలకు భయం ఏర్పడుతుందని వివరించారు.మైనర్ యువకులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని చూసించారు. అనంతరం 10వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారు.

# ఘీంకరింపు

**-గజగజలాడిస్తున్న గజరాజులు**


**-మండలాన్ని వదలని ఏనుగుల గుంపు**

**-అరటి, మొక్కజొన్న, చెరకు, కర్బూజా పంటలు ధ్వంసం**

**-నష్టాల్లో రైతన్నలు**

**కొత్తూరు, మార్చి 19 (వార్త):** వసప గ్రామంలో ప్రవేశించిన గజరాజుల గుంపు ఆ గ్రామ రైతన్నలకు, అధికారులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. వంశధార నది తీరప్రాంతం కావడంతో నదిలో నీటి ప్రవాహం పూర్తిగా అడుగంటడంతో ఒరిస్సా నుంచి నది దాటి రాష్ట్ర సరిహద్దుల్లోని కడుమ, వసప , కుంటి భద్ర , సిరుసు వాడ గ్రామాల్లోకి పంటపోలలోని మొక్కజొన్న ,చేరుకు, అరటి , కర్బూజా పంటలను గతవారం పది రోజులగా ఈ నాలుగు ఏనుగుల గుంపు అక్కడే తిష్ట వేసి ఉదయం అంతా తోటల్లో పొలాల్లో తిరుగుతూ సాయంత్రం సేదతీరెందుకు వంశధార నదిలోకి దిగుతున్నాయి .ఒరిస్సా అటవీ ప్రాంతం నుంచి 14 ఏళ్ల కిందట 11 ఏనుగుల గుంపు జిల్లాలోకి ప్రవేశించించగా ప్రస్తుతం ఇప్పుపు నాలుగే మిగిలాయి. ఇంతవరకు సుమారుగా ఆంధ్ర,ఒరిస్సా లో కలిపి 17 మందిని ఈ ఏనుగుల గుంపు బలి







తీసుకున్నాయి. పంట ఆస్తి నష్టం సైతం ఎక్కువగానే చేశాయి. రైతన్నల నష్టానికి ఇంతవరకు ఏ ప్రభుత్వ కూడా సాయం అందించలేదు. ఏనుగులు తరలింపునకు గత వైసిపి ప్రభుత్వం ఆపరేషన్ గజ పేరిట లక్ష రూపాయలు ఖర్చు చేసి శేషాచల అడవుల్లో తరలించేందుకు ప్రయత్నించి విఫలమయ్యాయని అంటున్నారు. మరోవైపు గజరాజులను చూసేందుకు ప్రజలు ఎగబడటంతో అటవీ శాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అప్రమత్తంగా ఉండాలని చెబుతున్న ప్రజలు వినడం లేదని ఏనుగులు సమీపంలోకి వెల్లి వాటిని కవ్వించడం గాని పెద్దపెద్ద శబ్దలు వంటివి చెయ్యోద్దని అధికారులు ప్రజలకు సూచించారు. గ్రామాల్లోకి రాకుండా మంటలు వేసి ఒక కారంపొడి చల్లాలన్నారు తెలుపు ఎరుపు రంగులు దుస్తులు ధరించొద్దని ఎదురైతే బోర్లా పడుకోవాలని చెట్టు ఎక్కవద్దని తెలిపారు.

## బాలల రక్షణ, సంరక్షణపై అవగాహన

**పలాస, మార్చి 19(వార్త):** అనుమానస్పద వ్యక్తులు తారస్పడితే పోలీసులకు సమాచారం అందించాలని పలాస జిఆర్పి హెచ్ సి హరినాథ్ అన్నారు. పలాస రైల్వేస్టేషన్ లో బుధవారం చైల్డ్ హెల్ప్ డెస్క్, జిఆర్పి సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్ కలసి ప్లాట్ ఫామ్ 2, 3 లో రైలు ప్రయాణికులకు అనుమానాస్పద రీతిలో 18 సంవత్సరములోపు బాల బాలికలు ఎవరైనా ఒంటరిగా కనిపించిన ఎడల 1098 కు సంప్రదించాలని అవగాహన కల్పించారు. రైల్లో ప్రయాణించేటప్పుడు తెలియని వ్యక్తుల దగ్గర నుంచి ఆహార పదార్థాలు తీసుకోవద్దని అక్రమంగా గంజాయి తరలించిన తగిన చర్యలు తీసుకుంటామని, రైల్లో డోర్ దగ్గర ఎవరు కూర్చోవద్దని రైల్వే ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిఆర్పి కానిస్టేబుల్ శ్రీనివాసరావు, చైల్డ్ హెల్ప్ డెస్క్ సూపర్వైజర్ బాల సరస్వతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి, రైలు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## మంత్రి లోకేష్‌కి ధన్యవాదాలు తెలిపిన మీసేవ అధ్యక్షుడు



**కొత్తూరు, మార్చి 19 (వార్త):** గత వైసిపి ప్రభుత్వ హయాంలో మీ సేవ ల సర్వీస్ లను పూర్తిగా నిర్వీరీయం చేసిన సంగతి అందరికీ తెలిసిందే దానివలన మీ సేవలో ద్వారా చేసిన సేవలన్నీ సచివాలయానికి పరిమితం చేయడం వల్ల మీ సేవలు పూర్తిగా నిలిపివేసే పరిస్తితిగా తయారైంది.అయితే కూటమి ప్రభుత్వం నేడు అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మీ సేవలలో సేవలన్నీ అందుబాటులోకి తెస్తామని ఒక ప్రకటన విడుదల చేయడంతో బుధవారం నాడు కొత్తూరు మండల మీసేవ మండల అధ్యక్షుడు అల్లు భగవాన్, ప్రధాన కార్యదర్శి మునకాల సంతోష్ ఆనందదాన్ని వ్యక్తపరిచి మంత్రి నారా లోకేష్ కు మీసేవలు తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు .



## సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**మెళియాపుట్టి, మార్చి 19(వార్త):** మెళియాపుట్టితో పాటు వివిధ గ్రామాల్లో గత కొంతకాలంగా వివిధ ప్రజా సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేయాలని పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి మెళియాపుట్టి మాజీ మండల పార్టీ అధ్యక్షులు, పాతపట్నం ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షులు అనపాన రాజశేఖరరెడ్డి తీసుకొని వెళ్లారు. అమరావతిలో ఉన్న ఎమ్మెల్యే మావిడి గోవిందరావుకు బుధవారం నాడు స్థానిక నాయకులతో అక్కడికి వెళ్లి ఆయన కలిసి మండల కేంద్రంలో గల పలువురు పేద ప్రజానీకం ఇళ్ళు స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి స్థలాలలతో పాటు గృహాలు సైతం మంజూరు చేయాలని, పలు వీధులలో రహదారులు, డ్రైనేజీల నిర్మాణాలను మంజూరు చేయాలనీ, త్రాగునీరు, సాగునీరుకు ఇక్కట్లు పడుతున్నారని వాటిని సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వాటి పరిష్కరనికి కృషి చేయాలని వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే ఎంజీఆర్ కు కలిసిన వారిలో రాజశేఖర్ రెడ్డితో పాటు టిడిపి నాయకులు హనుమంతు చంద్రశేఖర్, విష్ణ పండా, నాయకులు తదితరులున్నారు.

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డీఈఓ



**మందస, మార్చి 19(వార్త):** మందస మండలంలో జరుగుతున్న 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎస్.తిరుమలచైతన్య పరిశీలించారు. మొత్తం 1080 విద్యార్థులు ఆరు పరీక్షా కేంద్రాలలో కట్టుదిట్టమైన భద్రత నడుము ప్రశాంతంగా పరీక్షలు జరుగుచున్నాయని డీఈఓ చెప్పారు. ఆయనతో పాటు మందస మండల విద్యాశాఖాధికారి ఎం.లక్ష్మణరావు కూడా ఉన్నారు. పరీక్షల నిర్వహణపై ఈ జిల్లా విద్యాశాఖ అధికారి సంతృప్తి చెందారు. అంబుగాం పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్షా ఏర్పాట్లు పట్ల, తాగునీరు, గదులలో వెలుతురు, గాలిని, లైట్లు, ఫాన్లు ఏర్పాటును పరిశిలించారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాస్తున్నారని సంతృప్తి వ్యక్తపరచారు. పరీక్ష కేంద్రంలో సూపరిండెంట్ గా అనంతరావు, డిపార్టమెంట్ అధికారిగా చక్రధర్ వారితో పాల్గొన్నారు. పరీక్షల వద్ద 144 సెక్షన్ అమలు చేసినట్టు వారు తెలిపారు.

## ఆశీలు వేలం రూ.16 లక్షలకు ఖరారు




**పలాస, మార్చి 19(వార్త):** వాణిజ్య, వ్యాపార రంగాల్లో ఎంతగానో పురోగతి చెందుతున్న వాణిజ్య కేంద్రముగా పలాస- కాశీబుగ్గ జంట పట్టణంలో ఆశీలు వేలం పాటను జోగా కృష్ణారావు 16 లక్షల రూపాయలకు దక్కించుకున్నారని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరమునకు పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంనకు సంబంధించిన బహిరంగ మార్కెట్ ఆశీలు వేలం పాటను బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ వేలంపాటలో పలాస కు చెందిన జోగ కృష్ణారావు అత్యధికంగా 16.00 లక్షలకు వేలంపాటను దక్కించుకున్నారు. పాపారావు 15 లక్షల 90 వేలకు పోటీ పడ్డాడు. జంతువధ శాలను నిర్వహించే (కమేల) పాటను అబ్దుల్ రాజేష్ ఖాన్, హుస్సేన్ పోటీ పడగా రాజేష్ ఖన్నా రూ.50 వేలకు పాటను దక్కించు కున్నారు. ఈ వేలంపాటను మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించగా, మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి అమర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా, వేలం పాటలో కొందరు సిండికేట్ అయ్యారని, పురపాలక సంఘంలోని కొందరు వీరికి వంత పాడారన్న విమర్శలు బహిరంగంగానే వినిపించాయి.

## 'జిరాయితీ భూమిపై అసత్య ప్రచారాలు మానుకోండి'

**శ్రీకాకుళం/పలాస, మార్చి 19(వార్త):** వలాస మండలం శాసనం గ్రామం కోర్టు ఎదురుగా ఉన్న భూమిపై సోషల్ మీడియా లో ఇటీవల పలు అసత్య కథనాలు వెలు వడుతున్నాయని, దీనికి తనను బాధ్యునిగా చేస్తూ పలు కథనాలు వెలువడుతున్నాయని, ఇది సరికాదని తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. బుధవారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. వలాస కోర్టు ఎదురుగా 191/3 శాసనం గ్రామంలో రీసర్వే అనంతరం ఎల్పీ నెం 317లో ఉన్న 85 సెట్లు స్థలం బల్ల వాసుదేవు పేరున ఉందన్నారు. ఆయన పూర్వీకులు ప్రజల సౌకర్యార్థం చెరువును తవ్వించి ప్రజలకు నీటి సదుపాయం కల్పించారన్నారు. అనంతరం వారి వారసులు అక్కడ భూమి ధరలు ఎక్కువగా ఉండడం మూలంగా కాలక్రమేణా చెరువును కప్పేసి అమ్మ కాలు చేసుకున్నారన్నారు. దీన్ని అడ్డుకునేందుకు రెవెన్యూ అధికారులకు ఎటు వంటి హక్కులు ఉండవన్నారు. తమపై అసత్య ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హెచ్చరించారు.

# అసెంబ్లీ సాక్షిగా మంత్రి అచ్చెన్న అబద్ధాలు

**-కిడ్నీ రీసెర్చ్ కేంద్రానికి పునాదులేసిందెవరు ?**

**-భవనాలు ఎవరు ప్రారంభించారు?**

**-చార్మినార్, గోల్కొండ, విశాఖ స్టీల్‌ప్లాంట్ తామే కట్టామంటూ టీడీపీ నేతలు ప్రచారం చేస్తారేమో..**

**-రూ. 700 కోట్లతో ఉద్దానం వాటర్ ప్రాజెక్టు, రూ.70 కోట్లతో పలాస కిడ్నీ రీసెర్చ్ కేంద్రం మాజీమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కృషి**

**-వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి**




**పలాస, మార్చి 19(వార్త):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి.. తీరా వైసీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు కూడా ఆపివేసి, తిరిగి అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చం నాయుడు మాట్లాడడం విడ్డూరంగా ఉందని వైయస్సార్ సిపి శ్రీకాకుళం జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన రావు అన్నారు. బుధవారం ఆయన పలాసలో మాట్లాడుతూ, కొన్ని దశాబ్దాల నుంచి ఉద్దానం ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న కిడ్నీ మహమ్మారికి వేలాది మంది బలి కావడమే కాక వారి కుటుంబాలు కూడా వీధిన పడి.. ఒక సామాజిక సమస్యగా మారినప్పటికీ నాడు తెలుగుదేశం ప్రభుత్వ హయంలో కిడ్నీ రోగులు పట్ల కంటి తుడుపు చర్యలు తప్ప శాశ్వత పరిష్కారం చూపలేదని ధ్వజమెత్తారు. శ్రీకాకుళం జిల్లాలో ఇచ్ఛాపురం తోపాటు పరాస నియోజకవర్గం లో ఈ కిడ్నీ వ్యాధి తీవ్రత చాలా ఎక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కవిటి మండలం జగతి గ్రామంలో కిడ్నీ రోగులతో మాట్లాడి.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారని, స్థానికంగా కిడ్నీ రోగులు పడుతున్న ఇబ్బందులను వైయస్ జగన్మోహన్ రెడ్డికి డాక్టర్ సీదిరి అప్పలరాజు వివరించారని, అందుకు స్పందించిన జగన్ తాము అధికారంలోకి వస్తే కిడ్నీ మహమ్మారిని శాశ్వతంగా తరిమేందుకు పలాసలో ఒక కిడ్నీ రీసెర్చ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని, అలాగే కిడ్నీ రోగులకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం ప్రతినెల అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారని దుర్యోధనరావు గుర్తు చేశారు. గతంలో టిడిపి ప్రభుత్వం జిల్లాలో ఒక మెడికల్ కాలేజీ గాని ఇతర విద్య కేంద్రం గాని తీసుకువచ్చిన దాఖలాలు లేవని ఆయన ఎద్దేవా చేశారు. ఇటీవల రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు శ్రీకాకుళం జిల్లాలో కిడ్నీ రోగులపై మొసలి కన్నీరు కారుస్తూ.. గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే కిడ్నీ రోగులకు ఆదుకోవడం జరిగిందంటూ.. వైసీపీ ప్రభుత్వంలో కిడ్నీ రీసెర్చ్ కేంద్ర భవనాలు మాత్రమే నిర్మించడం జరిగిందంటూ.. కూటమి ప్రభుత్వం వచ్చాక రీసెర్చ్ కేంద్రం ఎంతో అభివృద్ధి చేశామని చెప్పుకోవడం ఆశ్చర్యం కలగ చేస్తుందని.. పలాస ప్రజలు రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడు అసెంబ్లీ సాక్షిగా ఆడుతున్న అబద్ధాన్ని గమనించారని ఆయన పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నాడు పలాస ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన ఆనాటి రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కృషి మేర పలాసలో భూసేకరణ చేయగా నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కిడ్నీ రీసెర్చ్ కేంద్రానికి పునాదిరాయ వేశారని.. తర్వాత కరోనా కాలంలో భవన నిర్మాణం పనులు కొద్దిరోజులు ఆలస్యం అయినా గాని తర్వాత మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో కిడ్నీ రీసెర్చ్ కేంద్రం ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు. మరి టిడిపి మాత్రం తామే కిడ్నీ రీసెర్చ్ కేంద్రానికి కృషి చేశామని.. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు తామే ఆదుకున్నామంటూ అసత్య.. అబద్ధాల ప్రచారం చేయడం ఎంతవరకు సమంజస మో ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో పలాస నియోజకవర్గంలో చేపట్టిన శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో సుమారు 700 కోట్ల రూపాయల వ్యయంతో ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో వంశధార నదీ జలాలు నుంచి ఇంటింటికి శుద్ధి చేయబడిన మంచినీరు సరఫరా చేసే విధంగా వైయస్సార్ సుజల ధార ప్రాజెక్టు తీసుకు రావడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు డాక్టర్ అప్పలరాజు కృషి చేశారన్నారు.

# గేట్‌లో మాన్య ప్రతిభ

**-197వ ర్యాంకుతో సత్తా చాటిన వైనం**

**శ్రీకాకుళం, మార్చి 19(వార్త):** శ్రీకాకుళం జిల్లా కు చెందిన అనంతపట్నాయకుని మాన్య 2025 గేట్ ప్రవేశ పరీక్షలో మెకానికల్ విభాగంలో 197 వ ర్యాంకు సాధించింది మాన్య తండ్రి శ్రీకాకుళం జిల్లా పోలీస్ కార్యాలయంలో క్లూస్ టీంలో పనిచేస్తున్నారు. జాతీయస్థాయిలో ర్యాంకు సాధించినందుకు ఆనందోత్సాహాలతో ఉన్నారు మాన్య బీటెక్ ఐఐటి ధన్బాద్ లో చదివారు బీటెక్లో డిస్టెన్స్ సాధించారు జాతీయస్థాయిలో మంచి ర్యాంకు సాధించినందుకు తన తల్లిదండ్రులు ప్రోత్సాహం ఎంతో తోడ్పడిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు పోలీస్ శాఖ లో పనిచేస్తున్న తండ్రి నిరంతరం బిజీగా ఉన్నా తన చదువుకి తగిన ప్రోత్సాహాన్ని అందించారని ఆయన తెలియజేశారు తన తల్లి వరం ప్రోత్సాహం కూడా ఈ ర్యాంకు సాధించడంలో దోహదపడిందని ఈ సందర్భంగా తెలియజేశారు ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసులో ర్యాంక్ సాధించాలని తన తపన అని ఆమె తెలియజేశారు.



# ప్రభుత్వ మహిళా కళాశాలను పరిశీలించిన సీసీఈ టీం

**శ్రీకాకుళం, మార్చి 19(వార్త):** ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) శ్రీకాకుళం నందు యాన్నువల్ అకడమిక్ ఆడిట్ 2023-24బీ2024-25 సంవత్సరాలకు ఆడిట్ చేయటానికి ఈనెల 17, 18 ,తేదీలలో "సి సిఈ" టీం కళాశాలకు విచ్చేశారు. వచ్చే సంవత్సరంలో "నాక్ "గ్రేడ్ కోసం వెళ్ళబోతున్న కాలేజీలకు "సీసీఈ" నుండి సభ్యులు వచ్చి పరిశీలించి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం ఆనవాయితీ . 'నాక్ ' అసెస్మెంట్ కి వెళ్లబోయే ముందు మరలా వస్తారు.

దీనిలో భాగంగా సిసిఈ నుండి డాక్టర్ కే .విజయ్ బాబు ఓ.ఎస్. డి. (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) డాక్టర్ టి. జాన్ కిరణ్ ఓ .ఎస్ .డి .(ఆఫీసర్ఆన్ స్పెషల్ డ్యూటీ) మిస్టర్ ఈ. వరప్రసాద్ (అకడమిక్ ఆఫీసర్ )విచ్చేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా వారు కళాశాలలోని ఆయా డిపార్ట్మెంట్లలోని కరికులర్, కో-కరికులర్, ఎక్స్ట్రా కరికులర్ కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.తరువాత లైబ్రరీ, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఐ.క్యు.ఏ.సి మొదలైన శాఖలలో కూడా సంబంధిత రికార్డులను పరిశీలించారు. లోటు ,పాటులను గమనించి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. తరువాత విద్యార్థినులతో కూడా మాట్లాడి వారి విషయాలను తెలుసుకున్నారు. రెండు రోజుల పరిశీలన అనంతరం ముగింపు సభలో వారు మాట్లాడుతూ- ప్రస్తుతం కళాశాలకు ఉన్న" ఏ" గ్రేడును నిలబెట్టుకుంటూనే, ఆ గ్రేడ్ పెరిగే దిశగా కృషి చేయాలని "ఆడిట్ టీం" అన్నారు. కళాశాలలో ఉన్న అధ్యాపకులు అందరూ కలిసికట్టుగా " టీం స్పిరిట్" తో పనిచేస్తున్నారని అభినందించారు. ఇటువంటి అధ్యాపక సిబ్బందికి చక్కని "దిశా నిర్దేశం" చేసి గ్రేడ్ పెరిగే విధంగా కృషి చేయాలని ప్రిన్సిపల్ గారికి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి. శంకర్ నారాయణ, అకాడమీక్ కో -ఆర్డినేటర్ సిహెచ్. కృష్ణారావు, ఐ .క్యు. ఏ.సి కోఆర్డినేటర్ ఎస్. పద్మావతి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీమతి టి. ఆదిలక్ష్మి మరియు కళాశాలలోని అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## కలమటను మర్యాదపూర్వకంగా కలిసిన సిరిపురం

కొత్తూరు,మార్చి 19 ( వార్త ) :శ్రీకాకుళం జిల్లా బిజేపి అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు టిడిపి జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ ని బుధవారం నాడు మర్యాద పూర్వకంగాకలిసారు.ఈ సందర్భంగా సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ ఈ భేటీలో కూటమి ప్రభుత్వంలో మిత్ర దర్మంగా అన్ని పనులు కలుపుకుని ముందుకు సాగాలని, సమన్వయ కమిటీల కోసం, జిల్లాలో వుండే సమస్యల పైన చర్చించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు తాడేలా భూపతి,కొత్తూరు మండల అధ్యక్షులు బురడా భాస్కరరావు, పాతపట్నం మండల అధ్యక్షులు పడాల షణ్ముఖరావు ,బడియాల బాబురావు, జాన్ కటారి,సుంకు ప్రసాద్, అప్పలరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.



# హామీలను అమలుచేయాలి




**కొత్తూరు, మార్చి 19 (వార్త):** రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ఉత్పత్తులని జి.సి.సి ద్వారా ఎందుకు కొనుగోలు చేయడం లేదని గిరిజన సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం కొత్తూరు మండలం ఇరపాడు గూడ, కొత్తగూడ గొట్టుపల్లి , భూతల గూడ , తదితర గ్రామాల్లో ప్రజా చైతన్య యాత్రలో నిర్వహించారు. ఈ సందర్భంగా సి.పి.ఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జి.సి.సి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మధ్య గిరిజన ఉత్పత్తులు 21 రకాల ఉత్పత్తులను 2027 వరకి కొనుగోలు చేస్తామని అగ్రిమెంట్ చేసి కొనుగోలు చేయకపోవడంతో గిరిజనులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారని ఆరోపించారు. గిరిజన ఉత్పత్తులను బయట వర్తకులు కొంటె ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఫైన్లేయడంతో గిరిజన ఉత్పత్తులు గిట్టుబాటు ధర లేక తీవ్ర అన్యాయం గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీడిపిక్కలు 80 కేజీల బస్తాకు 16 వేల రూపాయలు చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం జి.సి.సి ద్వారా మరియు ఆర్బికేల్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఆరోపించారు. జిల్లాలో షెడ్యూల్ ఏరియా తో కూడిన ఐ.టీ.డీ.ఏ ని ఏర్పాటు చేయాలని కోరుతూ మార్చి 25వ తేదీన చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.జిల్లలో ఐ.టి.డి.ఏ లేకపోవడంతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులు సాగు చేస్తున్న కొండపోరం పోగు ,బంజర భూములకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గిరిజన భూములను గిరిజనేతరులు తప్పుడు పత్రాలు సృష్టించి దురాక్రమణ చేసుకుంటున్నారని దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. గిరిజన గ్రామాల్లో విద్య వైద్యం మంచినీటి సౌకర్యం రోడ్లు సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వ డిమాండ్ చేశారు జీవో నెంబర్ 3 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు రామారావు, మొఖలింగం,( కిష్ణరమణ, మోహన్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు..




## ప్రథమ చికిత్స చేసి కాపాడండి

**శ్రీకాకుళం, మార్చి 19(వార్త):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో సీనియర్ ప్రొఫెషనల్ ఫస్టే ఎయిడ్ ట్రైనింగ్ 8 రోజులు (తేదీ 19-03-2025 నుండి 26-03-2025 వరకు) ప్రారంభించడం జరిగింది.జిల్లా నలుమూలల నుండి 20 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెడ్ క్రాస్ ప్రథమ చికిత్స శిక్షకులు, డాక్టర్ శ్రీకాంత్ మరియు ప్రోగ్రాం మేనేజర్ గొలివి రమణ, కోఆర్డినేటర్ సత్యనారాయణ గార్లుచే ప్రథమ చికిత్సలో శిక్షణ ఇవ్వడం జరిగినది. శిక్షణలో భాగంగా హై బీపీ, గుండెపోటు, సిపిఆర్ ప్రక్రియ పై అవగాహన, ఆపద సమయాల్లో గాయాలు కట్లు కట్టుట, పాముకాటు, తేలుకాటు, “గుండెపోటు వచ్చిన వారికి ప్రథమ చికిత్స, కరెంట్ షాకు తగిలిన వారికి చికిత్స, రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి, ఫిట్స్ వచ్చిన వారికి ప్రథమ చికిత్స ఇటువంటి మరిన్ని అంశాలపై శిక్షణ ఇచ్చినారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రథమ చికిత్స నేర్చుకొని ఆపదలో ఉన్నవారి ప్రాణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు కళ్యాణ్, బి.చిన్మయ్ రావు, మరియు రెడ్ క్రాస్ సిబ్బంది ఏ వో. నర్సింగరావు, మేనేజర్ గుణాకర్ రావు, పి.చైతన్యకుమార్ పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



**మెళియాపుట్టి, మార్చి 19(వార్త):**పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో గ్రామాలలోని పశువులకు గాలికుంటు వ్యాధి ప్రబలకుంట టీకాలు వేయడం జరుగుతుందని ప్రతి రైతులు, పశువుల పెంపకందారులు విధిగా టీకాలు వేయించుకోవాలని పాతపట్నం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ తెలిపారు. బుధవారం నాడు మండలంలో గల ముక్తాపురం గ్రామంలో పశువులకు టీకా వేస్తున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వల్ల పాల ఉత్పత్తిని తగ్గి పాడిరైతుకు నష్టాన్ని మిగుల్చుతుందని, పశువులు అనారోగ్యాల పాలు కాకుండా టీకాలు వేయించే విధంగా రైతులు దృష్టి సారించాలన్నారు. ఈ ప్రక్రియ నెల 30వ తేదీ వరకు జరుగుతుందని తెలియజేస్తూనే మండల వ్యాప్తంగా అన్ని పశువులకు వేయడానికి టీకా సిద్ధం చేశామన్నారు. రైతులు పశువుల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మృతుల కుటుంబాలకు చింతాడ పరామర్శ



**ఆమదాలవలస, మార్చి 19(వార్త):** ఆమదాలవలస మండలం కొరపాం, ఆమదాలవలస మున్సిపాలిటీ పాతినవానిపేట లలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను వైఎస్సార్ సీపీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ బుధవారం పరామర్శించారు.

# సెల్ఫ్ డిఫెన్స్‌పై విద్యార్థినులకు శిక్షణ



**శ్రీకాకుళం, మార్చి 19(వార్త):** ఆత్మ రక్షణ కళ పై ప్రతి ఒక్క విద్యార్థిని కి శిక్షణ అందించాలని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీ కె.వి మహేశ్వర్ రెడ్డి ఐపీఎస్ గారు ఆదేశాల మేరకు బుధవారం శ్రీకాకుళం మహిళ పోలీస్ స్టేషన్ సిఐ త్రినేత్రి ఆధ్వర్యంలో శక్తి బృందాలు సిబ్బంది మహిళా కళాశాల విద్యార్థులకు శక్తి యొక్క ప్రయోజనాలు తెలియజేసి ఆత్మరక్షణ గురించి నిపుణులైన శిక్షకులతో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళ సిఐ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అనేక సవాలను ఎదుర్కొంటున్నారని మహిళలపై దాడి జరిగే సమయంలో రక్షించుకోవడం చాలా అవసరం అన్నారు ఇందు నిమిత్తం సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఈ సెల్ఫ్ డిఫెన్స్ ప్రతి మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ప్రతి విద్యార్థిని ఫోన్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేసి ఆపద సమయంలో శక్తి యాప్ ద్వారా పోలీసులు యొక్క సహాయ సహకారాలు పొందగలరని తెలియజేశారు. ఎస్ ఓ ఎస్ బటన్, డయల్ 112 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయగా పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీయొక్క సమస్యను , ఆపదను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలశాల ప్రిన్సిపాల్ డా కె సూర్యా చంద్ర రావు, వైస్ ప్రిన్సిపాల్ పి శంకర్ నారాయణ, ఎస్పై చంద్ర కళ, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు



# చిన్న శ్రీనుకు పుత్ర వియోగం

**-పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని, మాజీ మంత్రి కురసాల, జిల్లా నేతలు చింతాడ రవికుమార్, కోట గోవిందరావు - అంతిమయాత్రకు తరలివచ్చిన వైసీపీ శ్రేణులు, అభిమానులు**



**శ్రీకాకుళం, మార్చి 19(వార్త):** విజయనగరం జిల్లా, జిల్లా పరిషత్ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు ( చిన్న శ్రీను) ద్వితీయ పుత్రుడు బుధవారం మర ణించారు. దీంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఆ కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసా దించాలని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కోరారు. అంతిమ యాత్రలో ఉత్తరాంధ్ర.వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు, విశాఖ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, విజయనగరం మాజీ ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామి, రాజాం మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్, శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు, వైసీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546